ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 31.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. **1.** జౌళి, దుస్తుల రంగం భారత సాంస్కృతిక వారసత్వంలో భాగమే కాకుండా కోట్లాది మందికి జీవనోపాధిని అందిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

2. చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ షాంఘై శిఖరాగ్ర సమావేశంలో అన్నారు.

3. కేంద్ర ప్రభుత్వం దేశంలో చిప్ తయారీ రంగాన్ని బలోపేతం చేసేందుకు 1.27 లక్షల కోట్లతో సెమికాన్ 2.0 పథకాన్ని ప్రకటించింది.

4. 16 రక్షణ రంగ ప్రభుత్వ సంస్థల వార్షిక పనితీరును రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రేపు న్యూఢిల్లీలో సమీక్షిస్తారు.

**EVE. PREZ NIFT CONVOCATION**

జౌళి, దుస్తుల రంగం భారత సాంస్కృతిక వారసత్వంలో భాగమే కాకుండా కోట్లాది మందికి జీవనోపాధిని అందిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ స్నాతకోత్సవంలో మాట్లాడుతూ ముర్ము... యువత తమ సొంత సంస్కృతి, మూలాలను మరచిపోకుండా అంతర్జాతీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దాదాపు 4 వేల మంది విద్యార్థులలో 85 శాతానికి పైగా మహిళలే ఉండటంపై ముర్ము హర్షం వ్యక్తం చేస్తూ... ఫ్యాషన్ పరిశ్రమలో మహిళల పాత్ర వేగంగా పెరుగుతోందని అన్నారు. సంప్రదాయ జౌళి కళను ఆధునిక సాంకేతికతతో, మార్కెట్‌తో

అనుసంధానించాలని సూచించారు. అలాగే 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని, యువత ఉద్యోగాలు వెతుక్కునే వారిగా మాత్రమే కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. గత నలభై ఏళ్లుగా ఎన్ఐఎఫ్టీ విద్యార్థులు భారతీయ డిజైన్లు, పట్టు కళలను ప్రపంచస్థాయిలో నిలబెట్టారని రాష్ట్రపతి ప్రశంసించారు.

**BYTE- PRESIDENT MURMU**

**NSD**

**FUR REV PM-BISHKEK VISIT**

బిష్కేక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియాన్ తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. పశ్చిమాసియా సంఘర్షణలపై ఆందోళన వ్యక్తం చేస్తూ మోదీ... చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని పునరుద్ఘాటించారు. వాణిజ్య నౌకలు, పౌరులకు ఎలాంటి హాని కలగకుండా స్వేచ్ఛా నౌకాయానాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం, కిర్గిజ్ రిపబ్లిక్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్‌తో సమావేశమైన మోదీ, ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించారు. ఆర్థిక, వాణిజ్య సంబంధాలను పెంపొందించుకోవడంతో పాటు విద్యార్థుల మార్పిడి, సాంస్కృతిక సహకారం ద్వారా ప్రజా సంబంధాలను మెరుగుపరచడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. అంతకుముందు, ఆర్మేనియా ప్రధాని నికోల్ పాషిన్యాన్‌తోనూ ప్రధాని భేటీ అయ్యారు. రక్షణ, ఆర్థిక, ఫార్మా, సైన్స్ అండ్ టెక్నాలజీ, విద్య, సాంస్కృతిక రంగాలలో పరస్పర సహకారాన్ని పెంచుకోవడంపై ఇరువురు నేతలు చర్చించారు. రెండు రోజుల కిర్గిజిస్తాన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ, రేపు జరగబోయే 26వ SCO శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు.

**NSD**

**FERTILIZERS- SWACHHATA PAKHWADA**

కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా రేపు రెండు వారాల 'స్వచ్ఛతా పఖ్వాడా-2026' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఎరువుల శాఖకు చెందిన అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయిస్తారు. ఈ స్వచ్ఛతా పఖ్వాడా వచ్చే నెల 15వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇందులో భాగంగా ప్లాస్టిక్ రహిత వాతావరణం కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నివారించడం, గుడ్డ సంచులు, మళ్లీ ఉపయోగించగల సీసాల వినియోగాన్ని ప్రోత్సహించడంపై ప్రజల్లో అవగాహన పెంపొందిస్తారు. భౌతిక, డిజిటల్ పని ప్రదేశాలలో పరిశుభ్రతను పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం, పని నాణ్యతలో మార్పులను తీసుకురావడమే ఈ దేశవ్యాప్త ప్రచారం ముఖ్య ఉద్దేశమని ఎరువుల శాఖ తెలిపింది.

**NSD**

**NADDA RHTC**

న్యూఢిల్లీ, నజఫ్‌గఢ్‌లోని గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రం పురోగతిపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగుల సంరక్షణ, మౌలిక సదుపాయాలు, సిబ్బంది నియామకం, విద్యా కార్యకలాపాలు, డిజిటల్ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి చేపట్టిన చర్యలను ఆయన సమీక్షించారు. నిర్మాణంలో ఉన్న పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని, అవసరమైన పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఈ కేంద్రంలో ఉచిత ఓపీడీ, ఎమర్జెన్సీ సేవలతో పాటు యాంటీ రేబీస్ వ్యాక్సినేషన్, యాంటీ స్నేక్ వెనమ్ కేంద్రాలు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నట్లు అధికారులు వివరించారు. RHTC నజఫ్‌గఢ్‌ను రోగుల వైద్య సేవలు, వైద్య విద్య, నర్సింగ్, అనుబంధ ఆరోగ్య శిక్షణకు సంబంధించి ఒక సమగ్ర కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నారు.

**NSD**

**EVE. VAISHNAW-SEMICON 2.0 PILLARS**

కేంద్ర ప్రభుత్వం దేశంలో చిప్ తయారీ రంగాన్ని బలోపేతం చేసేందుకు 1.27 లక్షల కోట్లతో సెమికాన్ 2.0 పథకాన్ని ప్రకటించింది. రానున్న కాలంలో ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్‌లో

భారత్ దాదాపు 10 శాతం వాటాను కైవసం చేసుకుంటుందని, అలాగే గ్లోబల్ వాల్యూ చైన్‌లో కీలక పాత్ర పోషిస్తుందని న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. వేఫర్ ఫ్యాబ్రికేషన్ నుండి చిప్ ఉత్పత్తి వరకు ప్రతి దశలోనూ భారత్‌ను అంతర్జాతీయంగా ఒక బలమైన శక్తిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని మంత్రి తెలిపారు.

**S/B- ASHWINI VAISHNAW**

**NSD**

**PM-GDP GROWTH**

2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత్ 7.8 శాతం అత్యుత్తమ జిడిపి వృద్ధి రేటును సాధించడాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినా, అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థల్లో ఆటంకాలు, ప్రపంచ ఆర్థిక అనిశ్చితులు ఉన్నప్పటికీ రికార్డు స్థాయిలో వృద్ధిని నమోదు చేయడం దేశ ప్రజల సమిష్టి కృషికి, పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు.

మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ... ఈ ఆర్థిక ప్రగతికి దేశ ప్రజల కష్టపడే తత్వమే ప్రధాన కారణమని అన్నారు. NDA ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ మంచి ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. దేశ ప్రజలందరికీ ఆర్థిక అవకాశాలను మరింత విస్తరించేందుకు ప్రధాని మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**NSD**

**RAJNATH-DPSU REVIEW**

16 రక్షణ రంగ ప్రభుత్వ సంస్థల వార్షిక పనితీరును రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రేపు న్యూఢిల్లీలో సమీక్షిస్తారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని పెంపొందించడం, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులను పెంచడం ప్రాముఖ్యతను ఈ సమీక్ష స్పష్టం చేస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ

తెలిపింది. ఈ సమావేశానికి HAL, మజగావ్ డాక్, BEL, BDL, గార్డెన్ రీచ్, BEML, మిధాని వంటి ఏడు ప్రధాన సంస్థల సీఎండీలు హాజరై, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం వాటా డివిడెండ్ చెక్కులను మంత్రికి అందజేస్తారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో డిపిఎస్‌యుల పనితీరు గణనీయంగా మెరుగుపడిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ సంస్థల మొత్తం టర్నోవర్ 1.29 లక్షల కోట్లకు చేరింది, ఇది మునుపటి ఆర్థిక సంవత్సరం కంటే 15.4 శాతం ఎక్కువ. అలాగే, పన్ను తదుపరి లాభం 15.6 శాతం వృద్ధితో 23 వేల కోట్ల రూపాయలు దాటింది. అంతేకాకుండా, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2025-26లో రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు 151.2 శాతం మేర పెరిగాయి.

**NSD**

**HARDEEP PURI-QATAR**

కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ఈరోజు ఖతార్‌లో భారత నూతన రాయబారిగా నియమితులైన డాక్టర్ కె. శ్రీకర్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత్, ఖతార్ దేశాల మధ్య పటిష్టమైన భాగస్వామ్యం కొనసాగుతోందని, అందులో ఇంధన రంగంలో సహకారం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా పెట్రోనెట్ ఎల్ఎన్‌జి, ఖతార్ ఎనర్జీ మధ్య కుదిరిన 20 ఏళ్ల ఎల్ఎన్‌జి సరఫరా ఒప్పందాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ ఒప్పందం ద్వారా 2028 నుండి 2048 వరకు ప్రతి ఏటా 7.5 మిలియన్ టన్నుల ఎల్ఎన్‌జి భారత్‌కు సరఫరా అవుతుందని తెలిపారు. ఇరు దేశాల మధ్య ఇంధన భాగస్వామ్యంలో ఇది ఒక చారిత్రాత్మక విజయమని, భారతదేశ దీర్ఘకాలిక ఇంధన భద్రతకు ఇది ఒక ప్రధాన ఆధారమని హర్‌దీప్ సింగ్ పురీ పేర్కొన్నారు.

**NSD**

**SANJIO EP-I 31-08-2026**

**EVE. PREZ NIFT CONVOCATION**

President Droupadi Murmu today said that the textile and apparel sector is not only an important part of India’s cultural heritage but also provides livelihood to millions of people. Addressing the convocation ceremony of National Institute of Fashion Technology (NIFT), the President

called upon students to adopt a global outlook while remaining rooted in the country's rich cultural heritage and values. Emphasising the growing role of women in the fashion industry, the President said around 85 per cent of the nearly four thousand students present at the event are women. She said India has immense potential to expand its global presence in fashion and textile technology. The President urged students to use their knowledge, skills and creativity to connect the country's traditional textile heritage with contemporary markets and new technologies.

**BYTE- PRESIDENT MURMU**

Calling upon the youth to contribute to the vision of Viksit Bharat by 2047, the President said students should not remain merely job seekers, but should strive to become job providers and create employment opportunities for others.

**BYTE- PRESIDENT MURMU**

President Murmu said that over the past four decades, NIFT students and professionals have made significant achievements at the national and international levels, bringing recognition to India. She appreciated the contribution of NIFT professionals in promoting Indian textiles, silk and design traditions on the global stage.

**BYTE- PRESIDENT MURMU**

President Murmu congratulated the graduating students, their parents and award winners for outstanding academic performance.

Union Textiles Minister Giriraj Singh said, in 2008, then President, Dr A P J Abdul Kalam delivered the NIFT convocation address and after 18 years again President Droupadi Murmu blessed the students. He said, around four thousand students today recieved their degrees. Textiles Secretary and Chairperson, Board of Governors NIFT Neelam Shami Rao said, the students are graduating at an exciting time for textiles, fashion and design. She said, the industry they will enter is changing at a remarkable pace and the boundaries between craft, fashion, design, engineering, creativity, technology and textiles are becoming increasingly fluid. The Secretary said, the fashion of tomorrow can draw strengths from the craft traditions of India.

**<><>ANUPAM/AKSHIT/1533**

**SANJIO::SWATI EP-II 31.08.2026**

**FUR REV PM-BISHKEK VISIT**

Prime Minister Narendra Modi held a bilateral meeting today with the

President of the Islamic Republic of Iran, Dr. Masoud Pezeshkian on the sidelines of the SCO Summit in Bishkek. The two leaders discussed bilateral ties. They also discussed the recent developments in the West Asia conflict and shared perspectives on the evolving situation. Prime Minister expressed concern at the escalation of tensions in the region and reiterated India's consistent position that all issues must be resolved through dialogue and diplomacy. Prime Minister also reiterated the need for continued efforts to ensure lasting peace and stability in the region. Calling for safeguarding the freedom of navigation and commerce, he emphasized that civilians and civilian infrastructure, including commercial shipping and seafarers must not be harmed under any circumstances. Later, the Prime Minister also met President of the Kyrgyz Republic Sadyr Zhaparov today. The two leaders reviewed the progress made in bilateral relations and reaffirmed their commitment to further strengthening the Strategic Partnership between India and the Kyrgyz Republic. They agreed to further enhance economic and commercial cooperation, taking into account the complementarities between the two economies. They also discussed growing people-to-people ties, including through student exchanges and cultural collaborations. Earlier in the day, Prime minister Modi met PM of Armenia Nikol Pashinyan in Bishkek. The two leaders discussed ways to further strengthen bilateral cooperation across various areas including defence, economic, pharma, science & technology, culture and education. They also exchanged views on regional and global developments, including the situation in West Asia. Prime minister is on a two day visit to Kyrgyzstan. Tomorrow, he will address the 26th Summit of the Shanghai Cooperation Organisation.

**<><><>VIKALP SHUKLA/BISHKEK/MAIL/1647**

**SANJIO EP-I 31.08.2026**

**NADDA RHTC**

Union Minister for Health and Family Welfare J.P. Nadda today chaired a review meeting to assess the progress of the Rural Health Training Centre (RHTC), Najafgarh, in New Delhi. During the meeting, Mr Nadda reviewed the implementation of initiatives aimed at strengthening patient care, infrastructure, manpower, academic activities and digital health systems at the Centre. The Union Minister directed all concerned agencies and institutions to ensure timely completion of ongoing works and

coordinated implementation of planned interventions. He emphasised close monitoring of deliverables, timely availability of manpower and equipment, and continued focus on quality patient care and medical training.The Centre's OPD and Emergency services are fully operational, along with the Anti-Rabies Vaccination Centre, Anti-Snake Venom Centre and other supporting facilities. During the review, Mr Nadda noted that RHTC Najafgarh has made significant progress in strengthening its clinical manpower and services. He further reiterated the importance of coordinated and time-bound action to further develop RHTC Najafgarh as a comprehensive centre for patient care, medical education, nursing and allied health training, and community-oriented healthcare. According to the Health Ministry, on an average monthly basis, RHTC recorded around 47 thousand OPD consultations and 9 thousand emergency attendances, besides 221 minor procedures done in August this year. TB symptom screening has also been integrated into routine OPD and PHC interactions under the TB Mukt Bharat Abhiyan. During the meeting Union Health Secretary Punya Salila Srivastava was also present.

**<><>ANAND/1655**

**SANJIO EP-I 31.08.2026**

**PM-GDP GROWTH**

Prime Minister Narendra Modi has termed India's exemplary GDP growth of 7.8 percent in the first quarter of Financial Year 2026-27, a herculean feat. In a social media post, the Prime Minister said that the achievement reflects the collective strength and resilience of the people of the country, despite oil price shocks, supply chain disruptions and global uncertainties. Meanwhile, Union Finance Minister Nirmala Sitharaman said that the credit for this strong performance goes to the people of the country and their hard work. The Finance Minister said that the reforms undertaken by the NDA Government, together with an agile management of the economy, are bearing results. She further said, Prime Minister Narendra Modi-led government remains committed to further expanding economic opportunities for all citizens.

**<><>RISHU/AMAN/1751**

**SANJIO EP-I 31.08.2026**

**EVE. VAISHNAW-SEMICON 2.0 PILLARS**

The government today notified the Semicon 2.0 scheme with an outlay of 1.27 lakh crore rupees to boost the chip manufacturing ecosystem in the country. With this India could account for nearly 10 percent of the global semiconductor industry market in the coming years and is expected to play a much bigger role in the global semiconductor value chain. Union Minister for Electronics and Information Technology, Ashwini Vaishnaw said this while addressing the media in New Delhi today. He highlighted that the country has achieved its target of developing 85 thousand semiconductor engineers in four years against the 10-year target, and has now set a new target of developing one lakh more engineers. The Union Minister also highlighted that the focus of the Government is towards making the country firmly embedded in the global semiconductor value chain, from wafer fabrication to chip production.**[S/B- ASHWINI VAISHNAW]**

During the event, Mr. Vaishnaw noted that there is confidence among global semiconductor industry stakeholders that India is the right destination for major investments in the coming decades. The Minister underlined that the speed at which projects have moved from approval to ground-breaking and then to commercial production in Semicon 1.0, has been particularly noted by the industry. Mr. Vaishnaw further said that India's talent pool, policy certainty and ease of working have contributed to the industry's growing interest in making India a base for semiconductor manufacturing and design.

**[S/B- ASHWINI VAISHNAW]**

The India Semiconductor Mission (ISM) will be the nodal agency for Semicon 2.0. It will invite applications, undertake technical and financial appraisal, recommend applicants and oversee implementation. ISM may implement the design and deployment categories with the assistance of C-DAC. The mission may also announce semiconductor deep-tech awards from 2026 to promote niche innovation.

**BISHAL DP-I 31.08.2026**

**RAJNATH-DPSU REVIEW**

Defence Minister Rajnath Singh will review the annual performance

review of 16 Defence Public Sector Undertakings (DPSUs) in New Delhi tomorrow. The Defence Ministry said that the review underscores the importance of developing new indigenous technologies and enhancing exports. The review meeting will be attended by the CMDs of seven DPSUs - Hindustan Aeronautics Limited, Mazagon Dock Shipbuilders Limited, Bharat Electronics Limited, Bharat Dynamics Limited, Garden Reach Shipbuilders and Engineers Limited, BEML, and MIDHANI. They will present dividend cheques for the Government's equity shares to the Minister for the Financial Year (FY) 2025-26. Highlighting the performance of DPSUs in FY 2025-26, the Ministry said that their total turnover stood around 1.29 lakh crore rupees, up 15.4 percent from the figure in FY 2024-25. It said, the DPSUs recorded cumulative Profit After Tax in 2025-26 of over 23 thousand crore rupees, registering a growth of 15.6 percent over the previous year. Further, in 2025-26, DPSU’s achieved an increase of 151.2 percent in exports over the previous Financial Year.

**<><>RISHU/PRIYA/1355 HRS**

**SANJIO EP-I 31.08.2026**

**FERTILIZERS- SWACHHATA PAKHWADA**

Chemicals and Fertilizers Minister, Jagat Prakash Nadda will inaugurate the two-week long Swachhata Pakhwada-2026 tomorrow. He will also administer a Swachhata Pledge along with all officers and staff of the Department of Fertilizers, on the occasion. The Pakhwada will be observed till 15th of next month. Concurrently, public awareness will be generated regarding the elimination of single-use plastics and promoting the use of cloth bags and reusable bottles. The Department of Fertilizers said that the nationwide campaign aims to foster cleanliness at both physical and digital workplaces, promote environmental conservation, and bring qualitative improvements to work culture. It added that this year, alongside physical cleanliness, special priority is being accorded to Digital Cleanliness and Record Management to enhance administrative efficiency, transparency, and further strengthen the e-filing system. Under this initiative, the e-Office and digital filing systems of the department will be streamlined including reviewing pending e-files in the e-Office system, digitally closing or archiving disposed cases, and systematizing databases.

**<><><> ARZOO/VISHNU/1740**

**SANJIO EP-I 31.08.2026**

**HARDEEP PURI-QATAR**

Union Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri today said that India and Qatar share a warm and enduring partnership, with energy cooperation as one of its key pillars. The Minister met newly appointed India's Ambassador to Qatar Dr. K. Srikar Reddy. In a social media post, Mr Puri highlighted the 20-year LNG agreement between Petronet LNG and QatarEnergy that secured over 7.5 million tonnes of LNG annually from 2028 to 2048. He described it as a landmark achievement in energy partnership between the two countries and an important pillar of India's long-term energy security.

**<><>RISHU/AMAN/1801**